

వివరాలు మెయిన్‌లో

**రైతులకు ఇబ్బందుల్లేకుండా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుంది**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 14 నవంబరు, 2024 | పేజీలు : 5

# రైతులకు ఇబ్బందులు రావొద్దు

## ఎమ్మెల్యే కుంభం అధికారులకు ఆదేశం

**ప్రజాపక్షం/వలిగొండ :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం వలిగొండ మండలం అరూర్ పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించి వద్ద కొనుగోళ్లపై రైతులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తీసుకొచ్చేలా విస్తృత స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. గన్ని బ్యాగ్స్, టార్పాలిన్ అందుబాటులో ఉండాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంట వెంటనే కొనుగోలు జరపాలని సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీలు, రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం కొనుగోలు చేశారని, ఇంకా ఎంత ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశాలున్నాయని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. పెద్ద ఎత్తున ధాన్యం దిగుబడులు చేతికందుతున్న నేపథ్యంలో ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, వలిగొండ ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మిల్లర్లు ఇబ్బంది పెడితే ఫోన్ చేయండి : ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**ప్రజాపక్షం /నిడమనూరుః** మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తే తనకు ఫోన్ చేయవచ్చునని నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి రైతులకు సూచించారు, బుధవారం మండల పరిధి రాజన్న గూడెం గ్రామంలో వెనిగండ్ల పిఎసిఎస్ ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి తో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పండించిన ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రకటించినందున రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలన్నారు. రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ స్పందించి మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు ఎవరు ఆందోళన ఆయన సూచించారు. అంతకుముందు రాజన్న గూడెం లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు, అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజన్న గూడెం గ్రామానికి చెందిన ఏదుల నరసింహారెడ్డి, బత్తుల చంద్రయ్య లను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం తాసిల్దార్ జంగాల కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి నంది కొండ రామేశ్వరి మట్టారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కొప్పోలు రామారావు, వెనిగండ్ల మాజీ సర్పంచ్ పోలే డేవిడ్, రాజన్న గూడెం మాజీ సర్పంచ్ ముంగి శివమరయ్య, ఊట్కూర్ మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండ శ్రీనివాస్ రెడ్డి పోలే రవి పగిళ్ల శివ మీ రెడ్డి వెంకటరమణ, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## తండ్రిని చంపిన కేసులో కొడుకు, కోడలు రిమాండ్..

**ప్రజాపక్షం/ మునుగోడు :** మునుగోడు మండలం చొల్లేడు గ్రామంలో సోమవారం తండ్రిని హత్య చేసిన కేసులో కొడుకు, కోడలును అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. చండూరు సిఐ వెంకటయ్య హత్యకు గల వివరాలను వెల్లడించారు. కుటుంబ తగాదాల విషయంలో చొల్లేడు గ్రామనికి చెందిన కట్కూరి రామచంద్రు వయస్సు (62) అనే వ్యక్తిని అతని సొంత కొడుకు అయిన కట్కూరి నర్సింహా, అతని భార్య కట్కూరి రేణుక ఇద్దరు కలిసి గొడ్డలితో నరికి చంపారు. కేసు నమోదు చేసి అప్పటి నుండి పోలీసులకు దొరకకుండా తిరుగుతున్న సదరు కట్కూరి నర్సింహా, అతని భార్య కట్కూరి రేణుకలను బుధవారం చండూరు సిఐ వెంకటయ్య, పట్టుకొని రిమాండ్‌కు తరలించారు.

## గ్రూప్–3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



వివరాలు మెయిన్‌లో

# వేగవంతంగా ధాన్యం కొనుగోలు



## జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరపాలని యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి బుధవారం బీబీనగర్ మండలం లక్ష్మీ దేవిగూడెంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని, పోచంపల్లి మండలంలోని జూలూరు, పోచంపల్లి గ్రామాలలోని పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నాణ్యత ప్రమాణాలతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని, కొనుగోలు కేంద్రంలోని సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తెచ్చి సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి రైతుల యొక్క వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో నమోదు చేసి రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కేంద్రం నిర్వాహకులకు తెలిపారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన ధాన్యం తేమ శాతాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం బీబీనగర్ గ్రామంలో చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శిస్తూ పక్కాగా సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించాలని, యజమానులు ఇచ్చిన ధృవ పత్రాలను ఏ ఒక తప్పు లేకుండా ఫార్మ్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. నిర్ణీత సమయంలో ఇచ్చిన ఇళ్లను సర్వే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, సంబంధిత మండల తహశీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో అలసత్వం తగదు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అలసత్వం తగదని జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయంలోనే మొత్తం కొనుగోలు కేంద్రాలలో చివరి గింజ వరకు ధాన్యాన్ని సేకరించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని నిరూపించే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేసే ప్రక్రియలో ఆయన బుధవారం జూలూరు, పోచంపల్లి మార్కెట్ యార్డుల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



## ఎంకెహెచ్‌పిఎస్ పట్టణ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** మాస్టిన్ కుల హక్కుల పోరాట సమితి పట్టణ కమిటీని బుధవారం రాష్ట్ర కమిటీ ఆదేశాలతో జిల్లా కమిటీ సభ్యులు ఎంపిక చేశారు. పట్టణ అధ్యక్షులుగా నాగిళ్ళ రామారావు, ఉపాధ్యక్షులుగా దర్శనం యల్లయ్య, కార్యదర్శిగా నాగేల్లి ప్రశాంత్, కోశాధికారిగా దుర్గాప్రసాద్, సహాయ కార్యదర్శిగా నర్సయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉపేందర్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సంఘం జిల్లా నాయకులు దర్శనం రాములు, లింగ య్య, ప్రసాద్, నాగరాజు, గోపి, సైదులు, సతీష్ పాల్గొన్నారు.

## రామన్నపేట ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఈశ్వర్



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ టి.ఈశ్వర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బి.వీరన్న ఆరోగ్య కారణాల రిత్యా తమ బాధ్యతలను ఆసుపత్రిలో సీనియర్ డాక్టర్‌గా పనిచేస్తున్న సివిల్ సర్జన్ ఈశ్వర్‌కు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈశ్వర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని తెలిపారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## సిలివేరు అనిల్‌కుమార్‌కు ఆత్మీయ సన్మానం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని శోభనాద్రిపురం ప్రాథమికొన్నత పాఠశాలలో 11 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా సేవలు అందించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన సిలివేరు అనిల్‌కుమార్ ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో ఇస్కిల్ల ప్రాథమికొన్నత పాఠశాలకు బదిలీ అయిన సందర్భంగా స్థానిక పాఠశాల సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పూర్వ విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు కళావతి, పంచాయతీ సెక్రటరీ పవన్‌కుమార్, సిబ్బంది శ్రీనివాస్, శ్యామ్‌కుమార్, అంగన్‌వాడి టీచర్లు సరిత, స్వరూపరాణి, ఆశాలు సంతోషి, మాధవి, పూర్వ విద్యార్థి శివప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రతి గింజా ప్రభుత్వం కొనుగోలు

### కోదాడ ఎంఎల్ఎ పద్మావతిరెడ్డి



**ప్రజాపక్షం/అనంతగిరి:** రైతులు పండించిన ప్రతి గింజాను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కోదాడ ఎంఎల్ఎ పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం అనంతగిరి మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఏ రైతు కూడా తన పంటని కనీసం మద్దతు ధర కన్న తక్కువగా అమ్ముకోవాల్సిన అవసరం లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి మోసాలకు తావులేకుండా పనిచేస్తాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరకు రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని, తుఫాన్ కారణంగా తడిచిన పంటని ఎండబెట్టి నూరుపు చేయాలని, పండించిన ప్రతి గింజను, రంగుమారిన కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, ముస్కు శ్రీనివాసరెడడ్డి, బుర్ర పుల్లారెడ్డి, ముత్తినేని కోటేశ్వరరావు, బాబునాయక్, దేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య, కీతా లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను డిఆర్‌డిఒ తనిఖీ



**ప్రజాపక్షం/అనంతగిరి:** రైతులు ధాన్యంను ఐకెపి కేంద్రాలకు తీసుకవచ్చేటప్పుడు మ్యాచర్, తాలు, మట్టిపెల్లలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిఆర్‌డివో అప్పారావు అన్నారు. బుధవారం మండలంలోని త్రిపురవరం, అమీనాబాద్, అనంతగిరి, శాంతినగర్ గ్రామాల్లోని ఐకెపి కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యంను తీసుకవచ్చిన వెంటనే కాంటా వేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే ధాన్యంను మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని కోరారు. ఆయన వెంట కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ హిమబిందు, ఎంపీడీవో సుష్మా, ఎపిఎం లక్ష్మి , డిప్యూటి తహసిల్దార్ శ్రీధర్, సిసిలు లక్ష్మ , ఏసు, ఐకెపి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి



**ప్రజాపక్షం/కోదాడ:** విద్యార్థులు చట్టాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ అన్నారు. బుధవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో నవంబర్ 14 బాలల దినోత్సవంను పురస్కరించుకుని కోదాడ న్యాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలో విద్యార్థులు క్రమ శిక్షణతో పాటు సత్ప్రవర్తనతో చదువుపై దృష్టిపెట్టి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. స్మార్టుఫోన్లు, మాదకద్రవ్యాల, ద్విచక్ర వాహనాలు నడపడంపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను విద్యార్థులు పాటించాలని సూచించారు. సమాజంలో బాధ్యతమైన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. విద్యార్థులు చదువులు పూర్తి చేసి ఉద్యోగాల్లో స్థిరపడ్డ తర్వాత తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యత పిల్లలదేనని అన్నారు. న్యాయవాదులు ఈవ్‌టీజింగ్, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, బాలిక సాధికారత తదితర విషయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీంషరిఫ్, ప్రధానోపాధ్యాయులు డి.మార్కేండేయ, పాఠశాల ఉపాధ్యాయులు, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై దాడులను అరికట్టాలి



**ప్రజాపక్షం/కోదాడ:** దేశంలో, రాష్ట్రంలో రోజు రోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఆర్‌కె మూర్తి డిమాండ్ చేశారు. హైద్రాబాద్‌లో అడ్వకేట్‌పై కత్తులతో దాడిచేసిన సంఘటనకు నిరసనగా బుధవారం కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు పెరుగుతున్న ప్రభుత్వాలు మాత్రం వారి రక్షణకు చర్యలు తీసుకోవడం లేదని ఆందోళనవ్యక్తం చేశారు. న్యాయవాదుల రక్షణకు సమగ్ర చట్టం రూపొందించి, దానిని అమలు చేయాలని, దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు గట్ల నర్సింహరావు, చింతకుంట్ల రామిరెడ్డి, కోదూరు వెంకటేశ్వరరావు, హేమలత, దొడ్డా శ్రీధర్, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ట్రామా సెంటర్ కోసం కలెక్టర్ స్థల పరిశీలన



**ప్రజాపక్షం/చిట్యాల:** జాతీయ రహదారి 65నెంబర్‌పై అతిగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో క్షతగాత్రులయ్యేవారికి తక్షణం చికిత్స అందించడం కోసం ట్రామా సెంటర్ ఏర్పాటు కోసం బుధవారం రోజున నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండలంలో స్థల పరిశీలన చేశారు. స్థానిక తహసిల్దార్ జి కృష్ణనాయక్‌తో కలిసి మండలంలోని గుండ్రాంపల్లి రెవిన్యూ శివారు సర్వేనెం. 485, పెద్దకాపర్తి రెవిన్యూ గ్రామంలోని సర్వేనెం. 201లోని ప్రభుత్వ భూమిని ఈ సందర్భంగా పరిశీలించారు. ట్రామా సెంటర్ నిర్మాణం కోసం సుమారు ఒక ఎకరం భూమిని సేకరించనున్నట్లు తహసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎంఎల్ఎ కార్యక్రమంలో కనిపించని ఐకెపి కేంద్ర అధికారి సిసి ఏసు



**ప్రజాపక్షం/అనంతగిరి:** స్థానిక కోదాడ ఎంఎల్ఎ పద్మావతిరెడ్డి ఐకెపి కేంద్ర పరిశీలనకు వస్తే సంబంధిత అధికారులు హాజరు కాని సంఘటన బుధవారం మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంఎల్ఎ పద్మావతిరెడ్డి, తహసిల్దార్, ఎంపీడీవో, తదితర అధికారులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఐకెపి కేంద్ర నిర్వహణ సంబంధిత అధికారి ఏసు హాజరుకాకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుందని పలువురు నోట గుసగుసలాడుతుంది. ఎంఎల్ఎ పద్మావతిరెడ్డి ప్రభుత్వ కార్యక్రమాలను పరిశీలించిన తరుణంలో ఆయా సంబధిత అధికారులు తప్పక హాజరు కావాల్సి ఉంటుంది. ఐకెపి కేంద్ర నిర్వహణ అధికారి సిసి ఇలా హాజరుకాకపోవడం ఏంటనీ పలువురు చర్చించుకుంటున్నారు. ఈ అధికారి గతంలో కూడా ఇదే తీరుగా వ్యవహరించినట్లు పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సదిషలో సత్తా చాటిన అభినయశ్రీ



**ప్రజాపక్షం/చిట్యాల:** విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికితీసి భవిష్యత్తు ఇంటర్ విద్యలో ఉచిత విద్యను అందించే సదిష ఫౌండేషన్ వారు నిర్వహించే టాలెంట్ టెస్ట్‌కు నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన పాలకూరి అభినయశ్రీ ఎంపికైంది. గత ఆదివారం మహారాష్ట్రలోని నాందేడ్, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు కేంద్రాలలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ఎంపికైన 70మందిలో అభినయశ్రీ ఒకరుగా నిలిచింది. నేరడ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో విద్యనభ్యసిస్తున్న ఈ అమ్మాయికి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో సదిష ఫౌండేషన్ సంస్థ ఉచితంగా కార్పోరేట్ స్థాయి విద్యను అందించనుంది. ఈ ఘనతను సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రాంమ్మోహన్, ఉపాధ్యాయ బృందం, తండ్రి లక్ష్మణ్‌లు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**ప్రజాపక్షం/కోదాడ:** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ఎస్ఆర్ఎం పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి అన్నారు. బుధవారం బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు అలరించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తమ పాఠశాలలో విద్యతో పాటు చిన్ననాటి నుండి సామాజిక సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రంగు రంగు చీరెలతో విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చిర్ర సైదులు మృతి కాంగ్రెస్‌కి తీరనిలోటు

**ప్రజాపక్షం/మునగాల:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్ర సైదులు మృతి పార్టీకి తీరనిలోటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాడ్వాయి గ్రామానికి చెందిన చిర్ర సైదులు విద్యుత్ షార్ట సర్క్యూట్‌తో మృతి చెందారు.బుధవారం ఆయన మృతదేహానికి పార్టీ జెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అంతిమ విడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాంతగి బసవయ్య, యలక నరేందర్‌రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పల జానకిరెడ్డి, వట్యావుల సైదులు, సొంపంగు గోపి, మాజీ సర్పంచ్ లక్యానాయక్, అరుణప్రసాద్ పాల్గొన్నారు.

## విరాళం అందజేత



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఐటీఆర్‌ఆర్‌వోడీడీ సంస్థ హైద్రాబాద్ వారు సోచ్ ఫౌండేషన్ ద్వారా అంధుల, అనాధలకు వివిధ వృత్తి విద్యా కోర్సులు అందిస్తూ ఎన్నోరకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వారు నిర్మించే అందుల అనాధ ఆశ్రమానికి విరాళంగా మండల కేంద్రంలోని వివేకానంద హైస్కూల్ విద్యార్థులు రూ.1,08,671ను సంస్థకు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు ప్రిన్సిపాల్ తిరుగుడు మల్లిఖార్జున్‌ను, విద్యార్థులను సంస్థ ప్రతినిధులు అభినందించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** బాసర ఐఐఐటిలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని ఏబివిపి కొండమల్లేపల్లి నగర కార్యదర్శి చేపూరి కార్తీక్ బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కార్తీక్ మాట్లాడుతూ బాసరలో చదువుతున్న స్వాతిప్రియ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని అన్నారు. న్యాయం కోసం వెళ్ళిన ఏబివిపి నాయకులను బాసర అధికారులు ప్రైవేట్ సిబ్బందితో దాడి చేయించడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వమే బాధ్యత వహించి, ఆ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.




# పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం

### తుంగతుర్తి శాసనసభ్యులు సామేల్



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం మండలాలకు చెందిన 60 మంది లబ్దిదారులకు రూ. 24లక్షల 32వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగానే రూ. 5లక్షలతో ఉన్న ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 10లక్షలకు పెంచినట్లు తెలిపారు. సామాన్య ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు దరఖాస్తు చేసుకున్న వెంటనే సిఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, నాయకులు సుంకరి జనార్ధన్, వీరేష్, సుధాకర్, కృష్ణ, నాగరాజు, సుధాకర్, బాలకృష్ణ, భాస్కర్, కోట్య నాయక్ పాల్గొన్నారు.

# ప్రధానికి మద్దతుగా బిజెపి సభ్యత్వాలు



**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా బిజెపి పార్టీ సభ్యత్వాలను తీసుకోని ప్రధాని నరేంద్రమోదీకి మద్దతుగా నిలవాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా అభివృద్ధి చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో తీసుకవచ్చేలా పని చేయాలన్నారు. మండలంలోని 40 పోలింగ్ బూత్‌లలో నూతనంగా కమిటీలతో పాటు 5శక్తి కేంద్రాలకు ఇన్‌చార్జీలను నియమించనున్నట్లు తెలిపారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకుంటామన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోకల రాములు, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, నాయకులు చల్లమల్ల నరసింహ్మా, సలిగంటి వీరేంద్ర, ఎండి అబిద్, మధు, శోభారెడ్డి, నరేష్, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/నందికొండః** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక విజయవిహార్ లో బుధవారం మాల మహానాడు ముఖ్యకార్యకర్తల సమావేశం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోలి సైదులు,చైర్మన్లు బోగరి విజయకుమార్, తెలగమల యాదగిరి, జిల్లా సీనియర్ నాయకులు నామ లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం నియోజకవర్గస్థాయిలో కమిటీ ఏర్పాటులో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నూతన కమిటీని ఏర్పాటు చేయటం జరిగిందని ఇందులో నియోజకవర్గ కన్వీనర్ గా గుంటి కోటేశ్వరరావును,కో కన్వీనర్లుగా కోరె నాగార్జున, కులుకుల పల్లి నాగార్జునను ఎన్నుకోవడం జరిగిందని ఆయన అన్నారు ఆ తర్వాత త్వరలో సాగర్ లో మాల సోదరులు, ఉద్యోగస్తుల తో సన్నాహక సదస్సును నిర్వహిస్తామని ఆయన అన్నారు. డిసెంబర్ లో హైదరాబాదులో జరిగే మాలల మహా సింహగర్జనను విజయవంతం చేయాలని జిల్లాలోని ప్రతి ఒక్కఇంటి నుంచి మాలలు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బత్తుల ప్రకాష్, కార్యదర్శులు రవీంద్ర భూపతి, యాళ్ల విజయ్, వెంకటసుబ్బయ్య, ఉద్యోగ సంఘ నాయకులు శాంసన్,వాసు, పాల్గొన్నారు.

# ఆదర్శ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌గా తీర్చిదిద్దుదాం




**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :**మండలంలోని మాదా ఎడవల్లి ఆరోగ్య ఉప కేంద్ర ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ను జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ ఆదర్శవంతమైన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ గా తీర్చిదిద్దడానికి నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని, దాని కొరకై సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో ఉన్న మందుల నిలువ కేంద్రాన్ని పరిశీలించారు. అసంక్రమిత వ్యాధుల నివారణకై ఇచ్చు మందుల నిలవలను పరిశీలించారు. అదేవిధంగా ఆరోగ్య ఉప కేంద్ర పరిధిలోని రిజిస్టర్లను మరియు రికార్డులను పరిశీలించి మార్గదర్శనం చేశారు. ఆశా కార్యకర్త పొందుపరిచే రిజిస్టర్లను కూడా ఇన్స్పెక్షన్ చేశారు. వీరి వెంట జిల్లా శిక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణకుమారి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పి శ్రీహరి ఆదిత్య సామాజిక ఆరోగ్య అధికారి బదుగు శ్రీరాములు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర డాక్టర్ ఎస్. లావణ్య మండల ఆరోగ్య పర్యవేక్షకులు టి. మధుసూదన్ , ఆరోగ్య కార్యకర్తలు జై వీరమ్మ బి నాగమణి ఆశా కార్యకర్త బి పద్మ లతో పాటు ఎన్ క్యూ ఏ ఎస్ అధికారులు, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పాల్గొన్నారు.



## సాగునీరందించడమే లక్ష్యం

**ప్రజాపక్షం/డిండి:** రైతాంగానికి సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సింగరాజుపల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు కాంట్రాక్టర్‌తో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్‌కు సంబందించిన పనుల వివరాలు ప్రస్తుతం చేపట్టాల్సిన పనుల వివరాలను ఎంఎల్‌ఏ బాలునాయక్ అడిగి తెలుసుకున్నారు. బిఆర్‌ఎస్ హయాంలో ప్రాజెక్టుల పేరిట వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదని అన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటిసి దేవేందర్‌రావు, నాయకులు యాదగిరిరావు, గోవర్ధన్‌రావు, హన్మంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జంగయ్య, లింగమయ శ్రీను, బధ్య, రాజు, లక్ష్మ ణ్, గోపాల్, వెంకటయ్య, లక్పతి, రాంసింగ్, హరికృష్ణ, సాయి, ఇరిగేషన్ ఈఈ శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, రైతుల సమస్యలను పరిష్కరించాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశంలో కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రం వెంటనే పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్నగౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్ఎస్ఎల్‌బీసీ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆల్ సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు మేరకు దేశ వ్యాప్త కార్మిక, కర్షకుల గురించి నవంబర్ 26న జిల్లా, రాష్ట్ర రాజధానుల వద్ద దేశవ్యాప్త కార్యాచరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల, రైతుల పట్ల అవలంభిస్తున్న అప్రజాస్వామిక చర్యలపై పోరాడాలన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన కోడ్‌లను రద్దు చేయాలని, రైతు చట్టాల విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. దేశంలో కాంట్రాక్ట్ కార్మిక వ్యవస్థకు భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలనలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. కార్మికుల, రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, చాంద్, నూకపంగు నాగయ్య, విక్రమ్, రమేష్, అఫ్జల్, మహేష్, విజయ్, వీరయ్య, సైదులు, రాములు, బుచ్చిబాబు, ఖలీల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించితే వాహనాలు సీజ్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** పరిమితికి మించి ప్రయాణికులను వాహనాలలో తీసుకుపోయినట్లయితే వాహనాలను సీజ్ చేస్తామని కొండమల్లేపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి వాహన యజమానులను హెచ్చరించారు. బుధవారం ఉదయం పేర్వాల నుండి చింతపల్లికి పరిమితికి మించి 20 మంది పత్తి కూలీలతో వెళుతున్న ఆటోను కొండమల్లేపల్లి చౌరస్తాలో ఆపి నిర్లక్ష్యంతో వ్యవహరించిన ఆటో డ్రైవర్ మారం ఆంజనేయులుపై కేసు నమోదు చేసి, ఆటోను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో ఎక్కించుకున్నట్లయితే అట్టి వాహనాలను సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని అన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షులుగా సీతారాంరెడ్డి

**ప్రజాపక్షం/డిండి:** డిండి మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం (ఐఎన్‌టియూసి) నూతన కమిటిని బుధవారం ఐఎన్‌టీయూసి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నల్లవెల్లి సీతారాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా సుజాత, ప్రధాన కార్యదర్శిగా వెంకటయ్య, కార్యదర్శిగా శ్రీనయ్య, కోశాధికారిగా లక్ష్మి, సలహాదారులుగా గోపాల్, సభ్యులుగా వెంకటయ్య, శ్రీను, బీక్య, సరిత, మహిళా అధ్యక్షురాలుగా రెబకలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటిని ఏపివో జయరాజ్, టీఏలు చంద్రశేఖర్, వెంకటయ్య, మదన్‌లాల్‌లు అభినందనలు తెలిపారు.

## బహుమతులు ప్రదానం



**ప్రజాపక్షం/డిండి:** డిండి మండల కేంద్రంలో జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఈనెల 11 నుండి ప్రారంభం కాగా 14న ముగుస్తున్నాయి. 14 గురువారం క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేసేందుకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్, జిల్లా కలెక్టర ఇలా త్రిపాఠి హాజరై జోనల్ స్థాయి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు పురస్కారాలు అందించనున్నట్లు డిండి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష బుధవారం తెలిపారు.

## గాలికుంటు టీకాలు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా పశువులకు ఉచితంగా వేస్తున్న గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డా. యాకుబ్ రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని మసాన్‌పల్లి, రామారం గ్రామాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిభిరంలో సుమారు 450 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ గోపాల్‌దాస్ ముత్తమ్మ, రాంరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్, గోపాల మిత్రలు గోవింద్, కృష్ణ, నరేష్, శ్రీను, సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ పంపిణీ

**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాల విద్యార్థులకు భువనగిరి విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు 60 మంది విద్యార్థినీ, విద్యార్థులకు షూను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తన వంతుగా ఈ సహాయం చేయడం జరిగిందని, దీనిని ఆదర్శంగా తీసుకొని మరికొంతమంది దాతలు ముందుకు రావాలని కోరారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో స్నేహ క్లబ్ అధ్యక్షురాలు సరళ , పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్ , వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి , సత్యనారాయణ , ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.



# ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు ఎత్తియాలి



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** బిసిలకు చట్టసభల్లో జనాభా ధమాస ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లా పల్లి అంజి,బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని యాదవ భవన్ లో సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్న కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు 4,000 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. బిసి గురుకులాల కు బిసి హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని అదేవిధంగా బిసి కులగనన కమిషన్ చేయడం వల్ల చట్టబద్రత కాదని ప్రత్యేక బిసి డిక్టేటర్ కమిటీ వేయాలని హైకోర్టులో పిటిషన్ వేసి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణ పోరాట ఫలితం బిసి డిక్టేటర్డిక్టేషన్ హెచ్ యు కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఎవరు అడగక ముందుకే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకువచ్చిందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అమలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో బిసి యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి లు భరత్ గద్ద నాగరాజు, జిల్లా కార్యదర్శులు వల్ల కీర్తి శ్రీనివాస్,వడ్డెబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇమ్మ్యునైజేషన్ షెడ్యూల్ కచ్చితంగా పాటించాలి



**ప్రజాపక్షం/మోటకొండూరు:** ప్రభుత్వ దవఖానలలో ఇమ్యూనైజేషన్ షెడ్యూల్‌లను ఖచ్చితంగా పాటించి, పిల్లలు వ్యాధుల బారిన పడకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కే.రామకృష్ణ అన్నారు. ఆయన బుధవారం మోటకొండూర్ పిహెచ్‌సిని సందర్శించి ఐస్ లైన్డ్ రిఫ్రిజిరేటర్ (ఐఎల్‌ఆర్)ను పరిశీలించి, వ్యాక్సిన్ నిల్వ, చలిక్రమ నిర్వహణను సమీక్షించారు. వ్యాక్సినేషన్ కవరేజ్ పెంపు, కోల్ చైన్ మెయింటెనెన్స్, కమ్యూనిటీ అవుట్రిచ్, సమగ్ర మైక్రో యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలని సూచించారు. వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సిబ్బంది చురుకుగా పాల్గొనాలని తెలిపారు. ఇమ్యునైజేషన్ అనేది అనేక తీవ్ర ప్రాణాంతక వ్యాధుల నుండి పిల్లలకు రక్షణ కల్పించే కీలక ఆరోగ్య భద్రత అని, ప్రతి టీకా వారికి బలమైన రోగ నిరోధకతను అందించి, క్షయ వ్యాధి, డిప్తీరియా, పొలియో, హెపటైటిస్ వంటి వ్యాధుల నుండి రక్షిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ విజయ్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పష్టత లేని సమగ్ర కుటుంబ సర్వే..



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి బుల్డోజర్‌తో తొక్కిస్తా, అడ్డొస్తే ఖతం చేస్తాం, తొక్కి నారా తీస్తాం, తొక్కేస్తం బిడ్డ అని అగౌరవంగా ఒక వీధి రౌడీలా మాట్లాడడం ఏంటని మాజీ ప్రభుత్వ విప్, మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జ్, క్యామ మల్లేశం ప్రశ్నించారు. బుధవారం భువనగిరిలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెడుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధి సామర్ధ్య, అధ్యయనాలు కోసం కులగనన ఇంటింటా సమగ్ర సర్వే పై స్వస్థత, ప్రణాళిక లేదని ఏదో తూతూ మంత్రంగా సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారని ఆరోపించారు. భువనగిరి ఖిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి పర్యటక కేంద్రంగా చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, జిల్లా నాయకులు పుట్టా వీరేష్ యాదవ్, ర్యాకల శ్రీనివాస్, రహీం, బబ్లు, సురేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని కాల్వపల్లి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త పల్సం సత్తయ్య గౌడ్ భార్య పల్సం రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతిపట్ల కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ ప్రగాఢ సానుభూతి తెలియచేసి, కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్దిక సహాయం స్థానిక నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్సం శ్రీరాములు గౌడ్, రైతు సమన్వయ సమితి సభ్యులు జిల్లాల బుచ్చిరెడ్డి, నాయకులు సప్పిడి మధుసుధన్ రెడ్డి, పల్సం లక్ష్మయ్య, భీమగాని రాములు, భీమగాని అయిలయ్య, పంజాల బాలరాజు, పల్సం శంకరయ్య, పల్సం కిష్టయ్య, పల్సం సుదర్శన్, పురుషోత్తమ్, పల్సం సంజీవ, పల్సం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జెట్ట రవీందర్‌కి డాక్టరేట్



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండలంలోని పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆత్మకూరు గ్రామానికి చెందిన జెట్ట రవీందర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ వ్యాయామ విద్య విభాగంలో పిహెచ్‌డి అడ్మిషన్ పొంది సీనియర్ ప్రొఫెసర్ బీ.సునీల్ కుమార్ పర్యవేక్షణలొ ఏ కంపారేటివ్ స్టడీ ఆన్ ఫిజికల్ ఫిట్నెస్ అమాంగ్ ది కబడ్డీ అండ్ ఖోఖో బాయ్స్ బిట్వీన్ ది ఏజ్ గ్రూప్ 1416 ఇయర్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అను అంశంను ఎంచుకొని, అధ్యయన పత్రాలు సమర్పించడం జరిగింది. దానిని పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు విద్యలో అత్యున్నతమైన పట్టా అయిన డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీని ప్రకటించినట్లు తెలిపారు. డాక్టరేట్ పొందిన రవీందర్‌ను పలువురు అభినందించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** తాజ్పూర్ గ్రామంలో కంటి సమస్యలు లేకుండా చూడడం జరుగుతుందని సామాజిక వేత్త గ్రామ అభివృద్ధి ప్రదాత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ర్యాకల శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో డాక్టర్ సుమంత్ కంటి దవాఖానా భువనగిరి సహకారంతో నిర్వహించారు. ఉచితంగా కంటి అద్దాలను డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, గ్రామ మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణను అమలు చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో సరైన న్యాయం చేయాలని కోరుతూ బుధవారం హైదరాబాద్ బిఆర్‌కె భవన్‌లో తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై రిటైర్డ్ హైకోర్టు జడ్జితో కమిషన్ డాక్టర్ జస్టిస్ సమీమ్ అక్తర్‌కి భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిపంగ చందు ఉన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడికి ఒయు డాక్టరేట్ ప్రదానం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** మండలంలోని జానకీపురం గ్రామానికి చెందిన బోనాల మహేష్ బుధవారం ఓయూ డాక్టరేట్ పట్ట అందుకున్నారు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ క్రీడలు విభాగంలో ప్రొఫెసర్ బి.సునీల్ కుమార్ పర్యవేక్షణలో ఎఫెక్ట్ ఆఫ్ రెసిస్టన్స్ ట్రైనింగ్ ఫర్ ది డెవలప్మెంట్ ఆఫ్ మోటర్ ఫిట్నెస్ అండ్ ఫీషియోలాజికల్ వేరియబుల్ అమొంగ్ కబడ్డీ ప్లేయర్స్ అనే అంశం మీద పరిశోధనలు చేశారు. ఈయన జరిపిన పరిశోధనలకు గాను ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ప్రస్తుతం ఆయన పల్లెర్లలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన సంజీవరెడ్డి

**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూరు మండలంలోని మాటూర్‌కు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు అనంతుల మాధవ రెడ్డి వివాహ వేడుకలు ఆలేరు ఎఎన్ఆర్ గార్డెన్స్‌లో జరుగగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతుల లక్ష్మారెడ్డి, జెన్న సిద్ధులు, బంద్రు సిద్ధులు, భైరపాక పరుశురాములు, భైరపాక సతీష్, ఎరుకలి విఘ్నేష్, భైరపాక ఉప్పలయ్య బొడ్డు సిద్ధులు, జంపాల శ్రీను, భైరపాక సిద్ధులు, బంద్రు కుమార్, పప్పుల రమేష్, జెన్నె సిద్ధులు, జెన్నె రాజు, ముత్యపు వెంకటేష్, వాకిటి చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్ మంజూరుకు హామీ



**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూరు మండలంలోని మాటూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ గ్రామంలో వాటర్ ఫిల్టర్ పని చేయడంలేదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డికి తెలుపగా తక్షణమే స్పందించి వాటర్ ఫిల్టర్ సంభందించిన కొత్త సామగ్రిని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఫిల్టర్ సామాగ్రి కోసం అడుగగానే హామీ ఇచ్చినందుకు మాటూర్ గ్రామస్తులు యెల్లంల సంజీవరెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతుల లక్ష్మారెడ్డి, జెన్న సిద్ధులు, బంద్రు సిద్ధులు, గంగరాజు అశోక్, భైరపాక పరుశురాములు పాల్గొన్నారు.

## హర్షవర్ధన్‌రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆహ్వానించిన క్రీడల ప్రతినిధులు

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** త్వరలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడిజిల్లాల అభ్యర్థిగా గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిని ఆహ్వానిస్తూ బుధవారం నల్గొండ జిల్లా హాకీ అసోసియేషన్ సెక్రెటరీ ఇమామ్ కరీం, చత్రపతి శివాజీ స్పోర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొమ్మపాల గిరిబాబు లు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఇటీవల పండిత, పీఈటీలను స్కూల్ అసిస్టెంట్లుగా అప్గ్రేడేషన్ సాధించడంలో గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి చేసిన కృషిని ఎవరు మర్చిపోలేరని అన్నారు, హర్షవర్ధన్ రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా అందరూ ఆమోదించాలని వారు కోరారు.



## లక్ష్మీనరసింహ్మా స్వామి కల్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/వలిగొండ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహ్మస్వామి దేవస్థానం వెంకటాపురం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం స్వామివారి కళ్యాణ మహోత్సవం అర్చకులు, వేదపండితులచే అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి పట్టు వస్త్రాలు అందజేసి ఆశీర్వచనం అందజేశారు. ఈ మహోత్సవంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు దంపతులు, చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి దంపతులు, అర్చకులు , సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ నాంపల్లి:** స్థానిక ఉన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభలో ఆ సంఘం నాంపల్లి మండల కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ ఈ మహాసభ, మండల కమిటీ ఏర్పాటుకు ముఖ్య అతిథులుగా ఎన్నికల అధికారిగా విచ్చేసిన గేర నరసింహ హాజరై కమిటీ ఏర్పాటు అనంతరం ఆయన మాట్లాడుతూ అధ్యయనం, సామాజిక స్పృహతో ముందుకు వెళ్తున్న సంఘం యుటిఎఫ్ అని తెలియజేశారు. మార్చిలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో యుటిఎఫ్ అభ్యర్థి అలుగువెల్లి నర్సిరెడ్డి గారిని రెండవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల యొక్క సంక్షేమం కోసం వారి కుటుంబాల సంక్షేమం కోసం కుటుంబ సంక్షేమ నిధి అనే పథకాన్ని తీసుకురావడం జరిగిందని ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 31 మంది మరణించాలని వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి ఆరు లక్షల చొప్పున ఒక కోటి 86 లక్షల రూపాయలను అందజేయడం ఈ రాష్ట్ర చరిత్రలో టిఎస్ యుటిఎఫ్ సాధించిన గొప్ప విజయం గా భావిస్తున్నామని వారు అన్నారు. మండల నూతన కమిటీ అధ్యక్షులుగా జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కస్ప రాజు, వెంకన్న ఉపాధ్యక్షులుగా ఏం వెంకటేశ్వర్లు ,కొండమీది కృష్ణవేణి, కోశాధికారిగా శ్రవణ్ కుమార్ ఎఫ్డబ్ల్యూఎఫ్ కన్వీనర్గా భూతం భక్తుల యాదగిరి ఉన్నారు.

## ఎమ్మెల్యే వివరాలను సేకరించిన సర్వే బృందం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ విద్య ఉపాధి కుల సర్వేలో భాగంగా బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కుటుంబానికి సంబంధించి సర్వే బృందం వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంపూర్ణ సమాచారం అందించారు. ప్రజలు సర్వేకు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, శంకర్, ఎన్యూమరేటర్ పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్ తీరుపట్ల చర్చ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పదేళ్లు మున్సిపాలిటీలో అధికారం చెలాయించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మున్సిపల్ పరిధిలో జరిగిన నిర్మాణాలు, అక్రమ నిర్మాణాల గురించి టౌన్ ప్లానింగ్ అధికారులను కోరడం వింతగా ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. చైర్మన్ సమాచారం కోరుతూ ఈనెల 3న రాసిన లేఖ ఒక కౌన్సిలర్ చేతికి దక్కడంతో ఆ లేఖను వైరల్ చేశారు. లేఖ కింద కార్టూన్ వేసే దొంగ తాళం దాపెట్టి నా తాళం పోయింది. ఎలా అడిగినట్లు ఉంది. ఇగో గత పదేళ్లు మీరు చైర్మన్ పదవిలో ఉన్నారు. మీకన్నా నాకు ఏం తెలుసు అనే కమీషనర్ సమాధానం ఇచ్చినట్లు కార్టూన్, మిర్యాలగూడ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లకు ఈనెల 3న పంపిన లేఖలో ఇప్పటివరకు భవన నిర్మాణ అనుమతుల, అనుమతి లేని వివరాలు, అనధికార భవనాలపై తీసుకున్న చర్యల గురించి ఈనెల 11లోగా ఇవ్వాలని కోరారు.

## బయోమెట్రిక్ శిక్షణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో ఈనెల 17, 18న గ్రూప్ 3 పరీక్షలు జరగనున్నాయి. ఈనెల 17న ఉదయం మధ్యాహ్నం రెండు పరీక్షలు జరగనుండగా ఈనెల 18న ఉదయం పరీక్ష జరగనుంది. ఆయా పరీక్షల ఇన్విజిలేటర్లకు బుధవారం కేవిన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బయోమెట్రిక్ అభ్యర్థుల నుంచి తీసుకొనే విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, పరీక్షల నిర్వహణ ఆర్సీవో వెంకటరమణ, టీజీపీఎస్సీ అధికారులు 56 మంది ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ హరిబాబు మాట్లాడుతూ పట్టణంలో, మండలంలో గ్రూప్ 3 పరీక్షలకు జరుగుతున్నారు. పరీక్షలకు హాజరై అభ్యర్థులకు అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులందరు టీజీపీఎస్సీ నియమ నిబంధనలను పాటించాలన్నారు.



## టిజిపిఎస్‌సి చైర్మన్ పదవిని బిసిలకు అందించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** టీజీపీఎస్సీ కమీషన్ చైర్మన్ డిసెంబర్ 3న పదవీకాలం పూర్తవుతున్నందున నూతన చైర్మన్‌గా బీసీలకు అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు మంత్రుల నుంచి కార్పోరేషన్ చైర్మన్‌ల వరకు కేవలం ఒకే సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు అరకొర పదవులు మాత్రమే కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క పక్క దేశమంతా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా దక్కాలని చెబుతుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ ఒకే ఒక కులానికి అన్ని పదవులు కేటాయిస్తూ సగానికి పైగా ఉన్న బీసీలను విస్మరిస్తున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని నిరూపించుకోవాలంటే టీజీపీఎస్సీ చైర్మన్‌గా బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు.

## తప్పులు లేకుండా వివరాలు సేకరించాలి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో సూపర్వైజర్ల వారీగా ఆర్ డి ఓ వై అశోక్ రెడ్డి రివ్యూ నిర్వహించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో నిర్వహించిన రివ్యూ లో సూపర్వైజర్లకు పలు సూచనలు చేశారు.సర్వేను సక్రమంగా నిర్వహించి అన్ని రకాల విషయాలను అడిగి ఎన్యూమరేటర్ తప్పులు లేకుండా క్షుణ్ణంగా వివరాలను పూర్తి చేయవలసిందిగా ఎన్యూమరేటర్ లకు సూచనలు చేయమని సూపర్వైజర్లకు సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎల్ వెంకటేశ్వర్ రావ్, కె ఉమేష్ , ఎంపీడీవో నయాబ్ తహసిల్దార్ రామకృష్ణ , ఎంఈఓ నరసింహ , ఎంపిఎస్ఓ మల్లికార్జున్ , ఆర్ఐ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్ :** మండలంలోని నాగార్జున పేట గ్రామ శివారులోని ఫారెస్ట్ భూమిలో చెట్ల పొదలల్లో ఒక గుర్తు తెలియని మొగ వ్యక్తి మృతదేహం బుధవారం చోటు చేసుకుంది. ఉదయం ఒక మేకల కాపరి ద్వారా శవం కుళ్ళిన స్థితిలో ఉందని సమాచారం రాగా పోలీస్ వారు అక్కడకి వెళ్ళి చూసి శవం ప్రక్కన ఉన్న మృతుడి ఫోన్ ద్వారా అతని భంధువు లకు సమాచారం ఇవ్వనైనది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలలోకి వెళ్ళితే వారు అదవిదేవుల పల్లి మండలం, కొత్తనంది కొండ గ్రామానికి చెందిన కొర్రా రాజశేఖర్ తన భార్య మమత ఇద్దరు మగ పిల్లలతో హైదరాబాద్, మీర్ పేటలో ఉంటూ ఆటో తొలుకొని జీవిస్తున్నాడు. తన కుటుంభ ఆర్థిక పరిస్తితుల వలన మృతుడు గత నెల క్రితం 27న హైదరాబాదు నుండి నాగార్జున సాగర్ కి వచ్చినాడు మరుసటి 28న ఉందయం తన భార్య మామతకి ఫోన్ చేసి, పురుగుల మందు తాగుతున్నాను అని చెప్పి ఫోన్ కలువకుండా పెట్టుకున్నాడు , ఆమె , మృతుని బంధువు ఫోన్ చేసిన కలువక పోవడం తో మృతుడి భార్య అతను తప్పిపోయనట్లుగా మీర్ పేట పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టినది, ఎక్కడ వెతికినా అతని ఆచూకీ తెలియక పోవడంతో , మృతుని తమ్ము డు కూడా అదవిదేవులపల్లి పోలీస్ స్టేషన్ నందు కూడా మిస్సింగ్ కేసు పెట్టినారు.మృతుడి శవం ప్రక్కన ఒక పురుగుల మందు డబ్బా కూడా దొరికినది. మృతుడి అన్న కొర్రా సురేష్ ఫిర్యాదు మేరకు, తిరుమలగిరి సాగర్ ఎస్సై వీరశేఖర్ కేసు నమోదు చేసి, శవం కుళ్లిన స్థితి లో ఉండటం వలన డాక్టర్ ని సంఘటన స్థలం కి పిలిచి, శవ పంచనామా చేశారు.

## ‘108’లో ఖాళీ పోస్టుల భర్తీ కోసం ఇంటర్వ్యూ నిర్వహణ

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** 108 అత్యవసర అంబులెన్స్ సేవల కోసం ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పైలెట్స్ ఇంటర్వ్యూలు యాదాద్రి జిల్లా భువనగిరిలోని వెటర్నరీ హాస్పిటల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్, జిల్లా 108 ఇంచార్జి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో 108 అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.